# 31న ఓయూ 83వ కాన్వకేషన్

- అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌కు గౌరవ డాక్టరేట్
- 979 డాక్టరేట్లు, 57 బంగారు పతకాల ప్రదానం
- డాక్టరేట్లలో 608 మంది పురుషులు, 371 మంది మహిళలు
- బంగారు పతకాలు గెల్చుకున్న వారు ఆరుగురు పురుషులు, 39 మంది మహిళలు
- వివరాలు వెల్లడించిన ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్, చిత్రంలో అధికారులు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 26: ఉస్మానియా యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవాన్ని ఈ నెల 31 (మంగళవారం) న నిర్వహించనున్నట్లు ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్ తెలిపారు. ఠాగూర్ ఆడిటోరియంలో మధ్యాహ్నం రెండు గంటలకు ఈ వేడుక ప్రారంభమవుతుందని చెప్పారు. అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఓయూ గెస్ట్‌హౌజ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, పరీక్షల విభాగం, కంట్రోలర్ ప్రొఫెసర్ రాములుతో కలిసి వీసీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకకు రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథిగా శంతను నారాయణ్ హాజరై స్నాతకోత్సవ ఉపన్యాసాన్ని వెలువరిస్తారని తెలిపారు. ఓయూ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్న 49వ వ్యక్తిగా శంతను నారాయణ్ నిలుస్తారని చెప్పారు. ఇప్పటి వరకు లా విభాగంలో 30, సాహిత్యంలో 12, సైన్స్‌లో 6 గౌరవ డాక్టరేట్‌లను ఓయూ ప్రదానం చేసిందని గుర్తు చేశారు. వారిలో 18 మంది ప్రముఖ వ్యక్తులు, ఎనిమిది మంది రాజ కుటుంబీకులు, ఆరుగురు విదేశీ ప్రముఖులు, నలుగురు జాతీయ నాయకులు, ఐదుగురు న్యాయమూర్తులు, ముగ్గురు రాష్ట్రపతులు, ఇద్దరు ప్రధానమంత్రులు, ఇద్దరు కవులు ఉన్నారని వివరించారు. జూలై 2021 నుంచి జూలై 2022 వరకు వివిధ కోర్సులు పాసైన వారికి బంగారు పతకాలు ప్రదానం చేస్తామన్నారు. 2022 ఆగస్టు 6వ తేదీ నుంచి 2023 అక్టోబర్ 10వ తేదీ వరకు పరీక్షలు పాసైన వారికి పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం చేస్తామన్నారు. మొత్తం 57 బంగారు పతకాలను 45 మంది విద్యార్థులు గెలుచుకున్నారని, వారిలో ఆరుగురు అబ్బాయిలు కాగా, 39 మంది అమ్మాయిలు కావడం విశేషమన్నారు. 979 మంది పీహెచ్‌డీ పట్టాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 608 మంది పురుషులు కాగా, 371 మంది మహిళలని పేర్కొన్నారు. అత్యధికంగా 272 మంది ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ నుంచి, 189 మంది ఫ్యాకల్టీ ఆఫ్ సోషల్ సైన్సెస్ నుంచి పీహెచ్‌డీ పట్టాలు అందుకోనున్నారన్నారు. పట్టాలు అందుకునేందుకు దరఖాస్తు చేసుకోని వారు ఎగ్జామినేషన్ బ్రాంచి నుంచి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. తమ పేర్లు నమోదు చేసుకున్నవారు కంట్రోలర్ కార్యాలయం నుంచి ఎంట్రీ పాస్, ఐడీ కార్డులను పొందాలని సూచించారు. బంగారు పతకాలు స్వీకరించనున్న వారి వెంట ఒకరిని మాత్రమే అనుమతిస్తున్నట్లు పేర్కొన్నారు. పీహెచ్‌డీ పట్టాలు స్వీకరించబోయే వారి వెంట ఎవరినీ అనుమతించబోమని స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులకు పీఆర్‌వో కార్యాలయం నుంచి పొందిన పాస్ ద్వారా మాత్రమే ప్రవేశముంటుందని వివరించారు. కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొఫెసర్ రెడ్యా నాయక్, పీఆర్‌వో ప్రొఫెసర్ ప్యాట్రిక్, యూజీసీ డీన్ ప్రొఫెసర్ మల్లేశం, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధికారులు పాల్గొన్నారు.

## సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన



సిటీబ్యూరో, అక్టోబర్ 26(నమస్తే తెలంగాణ): సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా (సెమీ) ఆధ్వర్యంలో గురువారం హెచ్ఐసీసీ నోవాటెల్‌లో నగర పాఠశాలల విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. సుమారు 2000 మంది విద్యార్థులకు సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసస్సిటేషన్) చేయడంపై శిక్షణ అందించారు. సెమీ 25 ఏండ్ల జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించింది. చాలా మంది హార్ట్ ఎటాక్‌తో మరణిస్తున్నారని సెమీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ హరి ప్రసాద్ తెలిపారు. గుండెకు సంబంధించిన ప్రాథమిక చికిత్సపై అవగాహన లేకపోవడం వల్ల మరణాలు సంభవిస్తున్నాయని వివరించారు. కార్డియాక్ ఎమర్జెన్సీలో ప్రతి సెకన్ ముఖ్యమైనదేనని సీపీఆర్ చేస్తే ప్రాణాలు కాపాడుకోవచ్చని వివరించారు. సీపీఆర్ ప్రక్రియతో రక్తాన్ని ముఖ్యమైన అవయవాలకు ప్రవహింపజేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెమీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.శరవణ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె. సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి సామరస్యాలను చాటిన...
## యాన్ ఇన్‌వాల్యుబుల్ ఇన్వొకేషన్




'యాన్ ఇన్‌వాల్యుబుల్ ఇన్వొకేషన్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వంగీపురం శ్రీనాథాచారి, డీఐజీ సుమతి, జేకే భారవి తదితరులు

సిటీబ్యూరో, అక్టోబర్ 26(నమస్తే తెలంగాణ): ప్రపంచ సమస్యలను ప్రస్తావిస్తూ వాటికి పరిష్కారం చూపిస్తూ శాంతి, సామరస్యాలను ఎలుగెత్తుతూ ప్రముఖ ఆంగ్ల భాషా ప్రొఫెసర్, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, గిన్నిస్ బుక్ రికార్డ్ హోల్డర్ వంగీపురం శ్రీనాథాచారి రచించిన పుస్తకం 'యాన్ ఇన్‌వాల్యుబుల్ ఇన్వొకేషన్' (ఒక అమూల్యమైన ఆహ్వానం) ఆవిష్కృతమైంది. ఈ పుస్తకాన్ని విక్రయించగా వచ్చే సొమ్మును సమాజ సేవలకు వినియోగించనున్నట్లు శ్రీనాథాచారి తెలిపారు. పుస్తకం వెల రూ.5 కోట్లుగా నిర్ధారించారు. అమ్మగా వచ్చిన ధనంలో 25 శాతం తెలంగాణ ప్రభుత్వానికి, 25 శాతం కేంద్ర ప్రభుత్వానికి మిగిలిన 50 శాతం ఐక్యరాజ్య సమితికి అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ పుస్తకావిష్కరణలో శ్రీనాథాచారి తల్లిదండ్రులు నీలావతమ్మ, రామానుజాచారి, డీఐజీ సుమతి, ప్రముఖ సినీ సాహితీవేత్త జేకే భారవి పాల్గొన్నారు.

## పీజీ ఇంటర్నేషనల్ స్టడీస్ పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 26: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఏ ఇంటర్నేషనల్ స్టడీస్ కోర్సు పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ పరీక్షల విభాగం, కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈ కోర్సు రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 1వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో ఉన్నాయి.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26: మైనర్ ద్విచక్ర వాహనాన్ని నిర్లక్ష్యంగా నడపడంతో వెనకాల కూర్చున్న మహిళ కిందపడి తలకు తీవ్రగాయాలై చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ సరిత తెలిపిన ప్రకారం, కూకట్‌పల్లి ఎల్లమ్మబండ వాస్తవ్యులు ఓర్సు స్వామి, భార్య అరుణ. పేట్ బషీరాబాద్‌లోని యాదిరెడ్డి బండలోని ఉంటున్న తన తల్లిగారి ఇంటికి వచ్చారు. బుధవారం తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో సోదరుడు దండుగుల నాగరాజు (16) ద్విచక్ర వాహనంపై అరుణను తీసుకెళ్తూ నిర్లక్ష్యంగా నడపడంతో బండిపై నుంచి కింద పడింది. దీంతో అరుణ తలకు తీవ్రగాయాలై చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మృతి చెందింది.

## సాధారణ ప్రసవాలను పెంచాలి

చార్మినార్ డీఎంహెచ్‌వో డాక్టర్ రాజశ్రీ



సిటీబ్యూరో, అక్టోబర్ 26(నమస్తే తెలంగాణ): సాధారణ ప్రసవాలను మరింతగా పెంచేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాలని చార్మినార్ డీఎంహెచ్‌వో డాక్టర్ రాజశ్రీ అన్నారు. బస్తీ దవాఖాన వైద్యులతో ఆమె గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు. టెలి మెడిసిన్ సేవలు రోజుకు ఐదుగురి చొప్పున అందజేయాలని సూచించారు. అంటు వ్యాధులు ప్రబలిన వారికి మందులు అందజేయాలని, ఎప్పటికప్పుడు మందులు సరిపడా ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు. ఆరోగ్య మహిళ కేసులు ఉంటే దగ్గరలోని యూపీహెచ్‌సీలకు రెఫర్ చేయాలన్నారు. చార్మినార్ జోన్‌లో ఉన్న అన్ని యూపీహెచ్‌సీల్లో 70 శాతం సాధారణ ప్రసవాలు నమోదు అయ్యేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఆశాలు ఇంటింటి సర్వేలో జ్వర పీడితులను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపాలని సూచించారు. ఇందుకు జోన్ ప్రాంతంలోని మెడికల్ ఆఫీసర్లు 100 శాతం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సునంద డాక్టర్ బ్రిడ్జిస్, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ సీహెచ్‌వో రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీయూలో మానవ శాస్త్రం సదస్సు



సదస్సును ప్రారంభిస్తున్న ప్రతినిధులు

కొండాపూర్, అక్టోబర్ 26: డిజిటలైజేషన్‌తో సమకాలీన అనుభవం వల్ల 'సామాజిక పరివర్తనలో కలిగే మార్పులు, టెక్నాలజీ ప్రభావం, ఏఐ, ఇంటర్నెట్' అంశాలపై గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించిన 'మానవశాస్త్రం, డిజిటల్ కల్చర్' సదస్సులో ప్రముఖ వక్తలు పాల్గొని ప్రసంగించారు. వర్సిటీ ఆంత్రోపాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ఆంత్రోపాలజీ విభాగం హెడ్ ప్రొఫెసర్ ఎం.రొమేష్ సింగ్ అధ్యక్షత వహించగా, డిజిటల్ ఆంత్రోపాలజీ రంగంలో ప్రముఖ స్కాలర్ ప్రొఫెసర్ డానియేల్ మిల్లర్ ముఖ్య అతిథిగా హాజరై డిజిటల్ ఆంత్రోపాలజీ అధ్యయనంతో మానవ విజ్ఞానాన్ని ఎలా మెరుగుపర్చుకోవచ్చనే అంశంపై ప్రసంగించారు. రెండు రోజుల పాటు సాగే ఈ సదస్సుకు టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, సెంటర్ ఫర్ ఎకనమిక్ అండ్ సోషల్ స్టడీస్, ట్రైబల్ కల్చరల్ రీసెర్చ్ ఎండ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, కౌన్సిల్ ఫర్ సోషల్ డెవలప్మెంట్‌లు భాగస్వాములుగా వ్యవహరించాయి. ఈ కార్యక్రమంలో 100కు పైగా కార్యకర్తలు, ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, ప్లానర్లు, కన్సల్టెంట్లు పాల్గొన్నారు.


**kotak** **కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 27, BKC C-27, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (E), ముంబాయి-400051

బ్రాంచ్ కార్యాలయం: 6-3-1109/1, 2వ అంతస్తు, నవభారత్ ఛాంబర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

అనుబంధం IV-A (రూల్ 8(6)కు నిబంధన చూడండి)

**స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) & 8(6)కు నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం సహిత అమ్మకం ప్రకటన**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేసిన, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్/ కోటక్ మహీంద్ర బ్యాంక్ లిమిటెడ్) అధీకృత అధికారి ద్వారా లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిర ఆస్తులు/ ఆస్తి 1) **శ్రీ సంతోష్ కుమార్ దసిక,** ఇ.నం. ప్లాట్ నం. 27-40-281, జవహర్‌నగర్, మౌలాలి, సికింద్రాబాద్-500040 **(రుణగ్రహీత)** మరణించారు అతని న్యాయవారసులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు 2) **శ్రీమతి డి. విజయలక్ష్మి భర్త డి. ప్రభాకర్ రావు,** ఇ.నం. ప్లాట్ నం. 27-40- 281, జవహర్‌నగర్, మౌలాలి, సికింద్రాబాద్-500040 మరియు **శ్రీమతి డి. విజయలక్ష్మి భర్త డి. ప్రభాకర్ రావు,** ఫ్లాట్ నం. 301 & 308, శ్రీ వెంకటేశ్వర బ్లాక్, రాక్ వ్యూ అపార్ట్‌మెంట్స్, డి.నం. 30-642/4/A/F301 & 308, చంద్రగిరి కాలనీ (ఈస్ట్), మల్కాజ్‌గిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ- 500047-న్యాయవారసులు నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మరియు చెల్లించవలసిన మొత్తాలు 26-10-2023 నాటికి **రూ. 66,11,724.79/- (అరవై ఆరు లక్షల పదకొండు వేల ఏడు వందల ఇరవై నాలుగు రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే)** మరియు కాంట్రాక్చువల్ రేటువంతున వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలను రాబట్టుకొనుటకు ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అది ప్రాతిపదికన 17-11-2023న విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు గ్యారంటార్ (లు)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. తెలిసిన తాకట్టు రుణభారాలతో స్థిర ఆస్తులు/ ఆస్తి సంక్షిప్త వివరణ మరియు కొన్ని అమ్మక నిబంధనలు:

| రుణ ఖాతా నం. | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత (లు)/గ్యారంటార్(లు) పేరు | డిమాండ్ నోటీసు మొత్తం మరియు తేది | రిజర్వు ధర (RP) | బయానా (RPలో 10%) మరియు చివరి తేది | తనిఖీ తేది & సమయం | వేలం తేది & సమయం | బకాయి మొత్తం | ఏవైనా తెలిసిన తాకట్టు రుణభారాలు |
|---|---|---|---|---|---|---|---|---|
| HF38822852 (CRN 551199728) | 1. శ్రీ సంతోష్ కుమార్ దసిక (మరణించారు. అతని న్యాయవారసులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు) 2. శ్రీమతి డి. విజయలక్ష్మి (న్యాయవారసురాలు) | 07-07-2022 నాటికి రూ. 57,54,608.19పై. (యాభై ఏడు లక్షల యాభై నాలుగు వేల ఆరువందల ఎనిమిది రూపాయల పందొమ్మిది పైసలు మాత్రమే) | RP మొత్తం రూ. 83,45,700/- (ఎనభై మూడు లక్షల నలభై ఐదు వేల ఏడు వందల రూపాయలు మాత్రమే) | బయానా మొత్తం : రూ. 8,34,570/- (ఎనిమిది లక్షల ముప్పై నాలుగు వేల ఐదు వందల డెబ్బై రూపాయలు మాత్రమే). బిడ్ దాఖలుకు చివరి తేది మరియు సమయం: 16-11-2023. సమయం: సా. 4.00 గం.లోగా | 08-11-2023న ఉ. 11.00 గం. నుండి మ. 3.00గం. | 17-11-2023న మ. 12.00 గం. నుండి మ. 1.00 గం. | 26-10-2023 నాటికి బకాయిలు రూ. 66,11,724.79/- (అరవై ఆరు లక్షల పదకొండు వేల ఏడు వందల ఇరవై నాలుగు రూపాయల డెబ్బై తొమ్మిది పైసలు మాత్రమే) | లేవు |

**స్థిర ఆస్తులు/ ఆస్తి వివరాలు: తనఖాపెట్టిన ఆస్తులు:** తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, GHMC మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మండలం పరిధిలో, మల్కాజ్‌గిరి, **చంద్రగిరి కాలనీ (ఈస్ట్)** వద్దగల బ్లాక్ నం.30 పరిధిలో కవర్ అయిన సర్వే నం. 465/A క్రింద దానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ ఏరియాలో కేటాయించిన కార్ పార్కింగ్ ప్రదేశం160 చ.అ.తో 2065 చ.అ. RCC సూపర్ బిల్టప్ ఏరియాతో 32 చ.గజాలు లేదా 26.75 చ.మీటర్ల UDS విస్తీర్ణం (642 చ.గజాలలో) PTIN No. 1170867278, మునిసిపల్ ఇంటి నం. 30-642/4/A/F 301 & 308, రాక్ వ్యూ అపార్ట్‌మెంట్స్‌లో శ్రీ వెంకటేశ్వర బ్లాక్ కాంప్లెక్స్‌లో మూడవ అంతస్తుపై నం. 301 & 308 కలిగిన నివాస ఫ్లాట్ మొత్తం. **ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** కారిడార్ & ఖాళీ, **తూర్పు:** ఖాళీ, **పడమర:** ఖాళీ, **భవనం సరిహద్దులు: ఉత్తరం:** 20' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 28' వెడల్పు రోడ్డు, **తూర్పు:** 20' వెడల్పు రోడ్డు, **పడమర:** 29' వెడల్పు రోడ్డు.

వేలం బ్యాంక్ ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వారి వెబ్ పోర్టల్ **www.bankeauctions.com** వద్ద ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. ఏ కారణం తెలుపకుండా ఏ సమయంలోనైనా ఇ-వేలం రద్దు చేయుటకు సంపూర్ణ అధికారం అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్‌ఫారం, డిక్లరేషన్ మొ||వి కలిగిన ఇ-వేలం అమ్మకం టెండరు డాక్యుమెంట్‌లోని సవివరమైన నియమ నిబంధనల కొరకు **www.bankeauctions.com & https://www.kotak.com/en/bank-auctions.html**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి మరియు **శ్రీ రామచంద్రన్ రాళ్ళబండి-మొబైల్:9515662010, శ్రీ బాలాజీ -మొబైల్ 8096369499 & శ్రీ కరుణ్-మొబైల్: 09686812683ను కూడా సంప్రదించవచ్చు.**

**తేది: 27-10-2023, ప్రదేశం: హైదరాబాద్** — సం/-అధీకృత అధికారి, కోటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్